క్లుప్తంగా

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

ఎల్.ఎన్.పేట: మండలం లక్ష్మీనర్సుపేట గ్రామంలో గల జగన్నాథ గ్రామీణ గ్రంథాలయానికి ఆదే గ్రామానికి చెందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ ఎం.కె.మిశ్రో పలు పుస్తకాలను బుధవారం వితరణగా ఇచ్చారు. విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలత పాటు పలు కథలు పుస్తకాలను గ్రంథాలయ నిర్వాహకులు సాయి పాణిగ్రహికి అందజేశారు. గ్రామ ఉప సర్పంచ్ ఆశోక్ పాణిగ్రహి ఉన్నారు.

59 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

హిరమండలం: ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని జెమ్స్ ఆస్పత్రి వైద్యాధికారి ప్రియాంక అన్నారు. మండలంలోని అక్కరాపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం ఆవరణంలో అమ్మన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా 59 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వడదెబ్బ తగులకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ట్రస్టు అధ్యక్షుడు తంగి రమేష్, గ్రామ పెద్దలు గోళ్ల సింహాచలం, గేదెల సింహాచలం ఉన్నారు.

కరజాడ వాసికి అరుదైన గౌరవం



అవార్డు అందుకుంటున్న నెమలిపురి సత్యనారాయణ

మెళియాపుట్టి: మండలంలోని కరజాడ గ్రామానికి చెందిన నెమలిపురి సత్యనారాయణకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటుదక్కింది. విశాఖపట్నంలోని నీరుకొండ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌సలో అసిస్టెంట్ ప్రొఫెషర్‌గా పనిచేస్తున్నారు. 'ప్రిజన్ రైటింగ్ డ్యూరింగ్ ఎమర్జెన్సీ ఇన్ ఇండియా ఎస్టడీ అనే అంశంపై పరిశోధన చేసి, ఆంధ్రవిశ్వ విద్యాలయం నుంచి పీహెచ్‌డీ చేసిన తొలి భారతీయుడిగా నిలిచారు. విశాఖపట్నం ఆంధ్రవిశ్వ విద్యాలయం ప్రొఫెషర్ ప్రసాదరెడ్డి చేతులమీదుగా అవార్డును అందుకున్నట్లు బుధవారం తెలిపారు. మండలానికి చెందిన వ్యక్తి కావడంతో పలువురు విద్యావేత్తలు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.


కేంద్ర ప్రభుత్వానివి ప్రజా వ్యతిరేక విధానాలు



సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తూరు: కేంద్రం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సిర్ల ప్రసాదరావు అన్నారు. బీజేపీ విధానాలపై సీపీఎం, సీపీఐ ఉమ్మడిగా నిర్వహిస్తున్న ప్రచార బేరీ కార్యక్రమంలో భాగంగా కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో సైకిల్ యాత్రను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్‌లకు ధారాదత్తం చేస్తుందని విమర్శించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను అదానీకి అప్పగించే పనిలో ఉందన్నారు. రాష్ట్ర విభజనలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దారుణమన్నారు. ప్రత్యేక హోదా కల్పించకపోవడంతో రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ విధానాలపై అన్ని ప్రజాసంఘాలు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఉపాధి పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ చంద్రకుమారి

మెళియాపుట్టి: ఉపాధి లక్ష్యాలను చేరుకోవాలంటే జాబ్‌కార్డు ఉన్న ప్రతీకుటుంబానికి 100 రోజుల పని దినాలను కల్పించాలని ఉపాధి ఏపీఓ రవి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను బుధవారం పరిశీలించారు. రెండుపూటలా పనులు చేయడం ద్వారా పూర్తిస్థాయి వేతనం లభిస్తుందని, పనులు చేసే సమయంలో సమయపాలన పాటించాలని, కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. ఉదయం 7 గంటలకే పనులు మొదలు పెట్టాలన్నారు. తీవ్ర ఎండల దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలన్నారు. వేతనదారులు, మేట్లు పాల్గొన్నారు.

సీఎం జగన్ సభకు తరలిన ప్రజలు



నరసన్నపేట: పోతయ్యవలస నుంచి సీఎం సభకు వెళ్తున్న మహిళలు



నరసన్నపేట: సుందరాపురం నుంచి బస్సులో వెళ్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



సారవకోట: మండల కేంద్రం నుంచి బస్సులో వెళ్తున్న మహిళలు



నరసన్నపేట: హడ్కో కాలనీ నుంచి బయలుదేరిన మహిళలు

సంతబొమ్మాళి మండలం మూలపేట వద్ద పోర్టు నిర్మాణం శంకుస్థాపనకు బుధవారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా నౌపాడ వద్ద నిర్వహించిన సభకు నరసన్నపేట, సారవకోట మండలాల నుంచి అధిక సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తరలివెళ్లారు.

– నరసన్నపేట, సారవకోట

ఫ్యామిలీ డాక్టర్ పేదలకు వరం



హిరమండలం: ధనుపురంలో వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారి యశ్వంత్



పాతపట్నం: బూరగాంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు శ్రీధర్

హిరమండలం: గ్రామీణుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం పేదలకు వరమని చొర్లంగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి యశ్వంత్ కుమార్ అన్నారు. మండలంలోని ధనుపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. 52 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మంచానికే పరిమితమైన రోగుల ఇళ్లకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని సూచనలు, సలహాలు అందించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. వైద్యాధికారి మౌనిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

123 మందికి వైద్య పరీక్షలు

పాతపట్నం: మండలంలో గల బూరగాం గ్రామంలోని ఎంపీపీ పాఠశాల వద్ద బైదలాపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యాక్రమం నిర్వహించారు. 123 మందికి వైద్యుడు ఐ.శ్రీధర్ వైద్య సేవలు అందించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ప్రహ్లాద పుల్లాయ్, సర్పంచ్ బిజిలి పుల్లాయ్, లక్ష్మణరావు, బాబూరావు, ఏఎస్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

విరాళాల వెల్లువ



రూ.50 వేల విరాళం అందజేస్తున్న గేదెల బాలకృష్ణ

పాతపట్నం: పాతపట్నంలోని నీలమణిదుర్గ అమ్మవారి గ్రామ పండగలు మే 21 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ పండగలకు ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం విరాళాలు సేకరించారు. సీతారాంపల్లి గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గేదెల బాలకృష్ణ రూ.50 వేలు, పాతపట్నానికి చెందిన విజ్ఞాన స్కూల్ తరఫున శ్రీధర్‌పట్నాయక్, గంగధర్‌లు రూ.50 వేలు, అమర జ్యోతి స్కూల్ యాజమాని ఎం.సోమేశ్వరరావు రూ.50 వేలు, శ్రీనివాస ఫంక్షన్ హాల్ యాజమాని తాటికొండ బాలకృష్ణ రూ.50 వేలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు లింగాల రవి కుమార్, పైల బాబ్జి, నూలు బుజ్జి, కొండాల యరకయ్య, పెద్దింటి అప్పారావు, శిర్ల జోగరావు, కనకాల కర్రన్న, ఎస్.ప్రభాకరరావు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది



కొత్తూరు: అవగాహన కల్పిస్తున్న రమణమూర్తి

నరసన్నపేట: ఆస్పత్రుల్లో షార్ట్‌సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని స్థానిక అగ్నిమాపక ఇన్‌చార్జి ఆఫీసర్ సుందరరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక అగ్నిమాపక సిబ్బంది బుధవారం కంబకాయ రోడ్డులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

కొత్తూరు: కొత్తూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులు, సిబ్బందికి స్థానిక అగ్నిమాపక కేంద్రం అధికారి జి.రమణమూర్తి బుధవారం అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రిలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పలు ప్రదర్శనల ద్వారా వివరించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తీసుకోవాల్సిన పలు రకాల అంశాలను ప్రయోగాల ద్వారా వివరించారు.

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

● మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ బాబు



మాట్లాడుతున్న బొడ్డేపల్లి రమేష్‌బాబు

ఆమదాలవలస: శ్రీకాకుళం మాజీ పార్లమెంట్ సభ్యుడు బొడ్డేపల్లి రాజగోపాలరావు శత జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రభుత్వం జీఓ విడుదల చేయడం హర్షణీయమని మాజీ మున్సిపల్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు బొడ్డేపల్లి రమేష్ బాబు అన్నారు. బుధవారం మెట్టక్కివలసలో గల ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌పై ప్రజలకు ఉన్న అభిమానాన్ని ప్రభుత్వం గుర్తించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బొడ్డేపల్లి శత జయంతి ఉత్సవాలు జరిపించడం శుభ పరిణామమన్నారు. దీనికోసం ప్రయత్నించిన జిల్లా పెద్దలు స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రి ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఉన్న పార్టీ నాయకులు పేరాడ తిలక్, పిరియా విజయ, సాయిరాజ్, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, దువ్వాడ శ్రీనివాసరావు, జిల్లా ప్రభుత్వ ఉన్నతాధికారులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి పాటుపడిన మాజీ పార్లమెంట్ సభ్యులు కణితి విశ్వనాథం మృతికి సంతాపం తెలిపారు. పార్టీ నాయకులు సువ్వారి నేతాజీ, బొడ్డేపల్లి కృష్ణారావు ఉన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

ఆమదాలవలస: ప్రజల మనసులను గెలిచి, ప్రజాక్షేత్రంలో రాజకీయ లెజెండ్‌గా దివంగత నేత బొడ్డేపల్లి రాజగోపాలరావు నిలిచారని ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దివంగత ఎంపీ శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేలా చొరవ చూపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆరు పర్యాయాలు శ్రీకాకుళం ఎంపీగా బొడ్డేపల్లి జిల్లా అభివృద్ధిలో కీలకంగా పనిచేశారన్నారు. శ్రీకాకుళం జిల్లాతోపాటు, ఆమదాలవలస నియోజకవర్గం ప్రగతికి ఆయన చేసిన కృషి మరవలేనిదన్నారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ సహకారంతో కాళింగ సామాజిక వర్గాన్ని బిసి-ఏ చేర్పించేలా దోహదపడ్డారన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ఆమదాలవలసలో సహకార చక్కెర కర్మాగారం, నైరా, రాగోలు, ఆమదాలవలసల్లో వ్యవసాయ పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయించడంలోనూ ఆయన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. బొడ్డేపల్లిని ఒక పార్టీకి చెందిన వ్యక్తిగా కాకుండా యావత్ జిల్లా ప్రజానీకం ఆయనను అభివృద్ధి ప్రదాతగా చూడాలన్నారు. జిల్లాలో అధికారికంగా బొడ్డేపల్లి శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కాళింగ జాతి ఐక్యతతో ముందుకు రావాలని స్పీకర్ పిలుపునిచ్చారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు

పాతపట్నం: మండలంలోని కాపుగోపాలపురం గ్రామ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై సెంచూరియన్ యూనివర్సిటీ అగ్రికల్చర్ సీనియర్ విద్యార్థులు బుధవారం అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని, పేడ, గత్తం, చెరువు మట్టి వంటివి సాగుకు ఉపయోగించడం వల్ల పంటలు అధిక దిగుబడితోపాటు ఆరోగ్యంగా ఉండవచ్చునన్నారు.

ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

ఆమదాలవలస: గత పదేళ్లల్లో ఆధార్‌ను నవీకరించుకోని ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత, బయోమెట్రిక్ వివరాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలకు మేరకు తప్పనిసరిగా నవీకరించుకోవాలని మునిస్సిల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్ బుధవారం తెలిపారు. పట్టణ పరిధిలోని లక్ష్మమడుపేట, గేటు వార్డు సచివాలయాల్లో ఉన్న ఆధార్ కేంద్రాల ద్వారా అందజేస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధార్ వివరాలు నవీకరించుకోకపోతే ఏక్షణంలోనైనా ఆధార్ సంబంధిత అన్ని పౌర సేవలతోపాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. ఆధార్ నవీకరణ కోసం వ్యక్తిగత హాజరుతోపాటు ప్రస్తుత చిరునామాను ధ్రువీకరించే ఏదేని గుర్తింపు పత్రంతో సంప్రదించి, నిర్ణీత రుసుం చెల్లించాల్సి ఉంటుందన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన నాయకులు



సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి

నరసన్నపేట: జిల్లాకు బుధవారం విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య, శ్రీశైన కార్పొరేషన్ చైర్‌పర్సన్ చీపురు రాణి, సుడా చైర్‌పర్సన్ కోరాడ ఆశాలత తదితరులు సభా వేదికపైన సీఎంను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.



సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని సత్కరిస్తున్న పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం



సరుబుజ్జిలి: సరుబుజ్జిలిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ల ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ.. జగనన్న స్టిక్కర్లను గోడలకు అతికించారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తూరు: మెట్టూరు బిట్ -3లో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస రూరల్: బొబ్బిలిపేటలో బ్రోచర్లను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎల్.ఎన్.పేట: యంబరాంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కంటి ఆపరేషన్లకు 15 మంది ఎంపిక



వృద్ధులను బస్సులో తరలిస్తున్న దృశ్యం

పాతపట్నం: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మంది వృద్ధులు విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రికి బుధవారం తరలించినట్లు స్థానిక ఆప్తాలమిక్ ఆఫీసర్ మోహన్‌రావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి కూడలి వద్ద నుంచి బస్సులో బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆప్తాలమిక్ ఆఫీసర్ మాట్లాడుతూ 60 ఏళ్లు నిండిన వృద్ధులకు వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయడంతో పాటు మందులు, కళ్లద్దాలు అందిస్తున్నామన్నారు. శంకర్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ రామారావు పాల్గొన్నారు.

శ్రీముఖలింగేశ్వర ఆలయానికి మరమ్మతులు



ఆలయ సిబ్బందితో మాట్లాడుతున్న పర్యవేక్షకుడు గోపీనాథ్ దీనా

జలుమూరు: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగం ఆలయంతోపాటు భీమేశ్వర, సోమేశ్వర ఆలయాల అభివృద్ధి, కొన్ని చోట్ల మరమ్మతు పనులు వెంటనే ప్రారంభించాలని కేంద్ర పురావస్తు శాఖ పర్యవేక్షకుడు గోపీనాథ్ దీనా అన్నారు. బుధవారం ఆలయాలను పరిశీలించి కన్జర్వేటివ్ అధికారి నవీన్‌కుమార్‌తో మాట్లాడారు. ప్రధాన ఆలయం గర్భగుడి ఫ్లోరింగ్ బాగులేదని, నీరు నిల్వ ఉండిపోవడంతో ఇబ్బంది పడుతున్నామని, వర్షం పడితే గర్భగుడి కారిపోతుందని అర్చకులు వివరించారు. భీమేశ్వర, సోమేశ్వర ఆలయాలు, మండపాలు శిథిలావస్థలకు చేరుకున్నాయని, వీటికి కూడా మరమ్మతులు, పాయింట్ వర్క్ చేయాలని గోపీనాథ్ దీనా ఆదేశించారు. ఈ ఆలయాలు చుట్టూ గ్రిల్స్, గార్డిన్ చేయాలన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సహాయక పరిశీలకులు, దేవేందర్ నాథ్‌బాయ్, ఉప పరిశీలకులు వీరాంజనేయులు, సిబ్బంది ఉన్నారు.